ప్రజల మాట ప్రగతి బాట

# వేములవాడ నియోజకవర్గం



కోనరావుపేట: రామన్నపేటలో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, నేతలు



పల్లిమక్తలో ఈవీఎంలో కారు గుర్తును చూపుతూ ఓటు అభ్యర్థిస్తున్న జిన్న అనిల్

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**చల్మెడలక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలి**
**బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం**



కథలాపూర్: భూషణరావుపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



చందుర్తి: లింగంపేటలో చల్మెడకు మద్దతుగా ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు నిహారిక, నేతలు

కోనరావుపేట, నవంబర్ 25: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ అన్నారు. శనివారం రామన్నపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ గెలిస్తేనే పథకాలు అమలవుతాయని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి చల్మెడను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సర్పంచ్ కాదాసు సంతోష్, గ్రామాధ్యక్షుడు, నేతలు పాల్గొన్నారు.

### తండ్రికి మద్దతుగా నిహారిక ప్రచారం

చందుర్తి, నవంబర్ 25: వేములవాడ నియోజకవర్గ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా లింగంపేటలో బీఆర్‌ఎస్ శ్రేణులు, చల్మెడ కూతురు నిహారిక ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ తిరుగుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, ఎంపీటీసీ పెగ్గెర్ల రమేశ్‌రావు, గ్రామాధ్యక్షుడు ఆకుల ఎల్లయ్య, సర్పంచ్ దప్పుల లక్ష్మి, ఉపసర్పంచ్ ముకుంద రావు, చిలువేరు రవి ఉన్నారు.

### ఊరూరా...జోరుగా ప్రచారం

కథలాపూర్, నవంబర్ 25: భూషణరావుపేట, తక్కళ్లపెల్లి, బొమ్మెన, పెగ్గెర్ల, గంభీర్‌పూర్, చింతకుంట గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు పూండ్ర జనార్దన్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మేడిపల్లి, భీమారం మండలాల్లో..

మేడిపల్లి, నవంబర్ 25: మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు గూండ్లపల్లి, పోరుమల్ల, కట్లకుంట, కొండాపూర్, భీమారం, దేశాయిపేట, గోవిందారం, మన్నెగూడెం, వెంకట్రావుపేట తదితర గ్రామాల్లో శనివారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, సర్పంచులు గడ్డం నారాయణ రెడ్డి, ఈర్నాల సంపత్ కుమార్, చెక్కపెల్లి అరుణ, నాంచారి స్వప్న, రాజేందర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్ రావు, ఎంపీటీసీలు పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, పల్లి అర్జున్, నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, సుధవేని లక్ష్మి, భూమేశ్‌గౌడ్, నాయకులు దోనకంటి వంశీరావు, అంగడి ఆనంద్‌కుమార్, రావు శ్రీనివాస్ రావు, సల్లూరి నారాయణగౌడ్, తోకల రవీందర్, ఎండీ అజీమొద్దీన్ పాల్గొన్నారు.

### చల్మెడకు చేపల సంఘం మద్దతు

మేడిపల్లి, నవంబర్ 25 : భీమారం మండల కేంద్రానికి చెందిన చేపల సంఘ సభ్యులు శనివారం సమావేశమయ్యారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, ఎంపీటీసీ పల్లి అర్జున్, నాయకుడు చెక్కపెల్లి రఘు, చేపల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లి: భీమారంలో చల్మెడకు మద్దతు తెలుపుతున్న చేపల సంఘం సభ్యులు



మేడిపల్లి: పోరుమల్లలో ప్రచారం చేస్తున్న నాయకులు,



గూండ్లపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ ఈర్నాల సంపత్‌కుమార్

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

చందుర్తి, నవంబర్ 25: వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరగనున్న ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ శనివారం వేర్వేరు ప్రకటనలో కోరారు. పార్టీ అధినేత సీఎం కేసీఆర్ హాజరుకానున్న సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గమనించి బీ ఆర్‌ఎస్‌ను ఆదరించాలని కోరారు. వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కు సకల వర్గాలు బాసటగా నిలుస్తున్నాయన్నారు.

## 10 వేల మంది హాజరు కావాలి

కథలాపూర్, నవంబర్ 25: వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించే బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలం నుంచి సుమారు 10 వేల మంది హాజరుకావాలని, సీఎం కేసీఆర్ పాల్గొనే భారీ బహిరంగా సభకు మండలంలో నుంచి బీఆర్‌ఎస్ నాయకులు అధికసంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

## రాజన్న ఆలయంలో వైకుంఠ చతుర్దశి పూజలు



పొన్నసేవతో ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న స్వామివారు
పాల్గొన్న అర్చకులు,భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 25 : కార్తీకమాసం వైకుంఠ చతుర్దశి సందర్భంగా శనివారం వేములవాడ రాజన్న ఆలయంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పొన్నసేవలో ఉంచి పురవీధులగుండా ఊరేగించారు. ఆలయంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామిని, శ్రీ లక్ష్మీసమేత అనంతపద్మనాభస్వామివారిని వివిధ రకాల చెట్లకొమ్మలను ఉంచిన పల్లకీసేవలో పురవీధుల్లో ఊరేగిస్తుండగా భక్తులు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారికి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీభీమేశ్వర, నగరేశ్వర, కేదారేశ్వరాలయాల్లో అన్నపూజలు చేశారు. ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. లక్ష సాయం



బాధితకుటుంబానికి రూ. లక్ష సాయం అందిస్తున్న లోక బాపురెడ్డి

కథలాపూర్, నవంబర్ 25: మండలంలోనిన భూషణరావుపేటకు చెందిన బత్తిని శ్రీకాంత్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి శనివారం రూ. లక్ష ఆర్థికసాయం అందించారు. శ్రీకాంత్‌కు ఇద్దరు చిన్నపిల్లలు ఉండడంతో వారి పేరిట బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్‌ను చిన్నారులకు అందించారు. శ్రీకాంత్ మృతి చెందడంతో బాధిత కుటుంబం ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి ఇబ్బందుల్లో ఉండడాన్ని గమనించిన బాపురెడ్డి మానవత్వం చాటుకొని రూ.లక్ష ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, గంగారెడ్డి, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి భీమారం ఉప సర్పంచ్

- **గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ**

మేడిపల్లి, నవంబర్ 25: భీమారం మండల కేంద్ర ఉప సర్పంచ్ బసవరాజుల రాజు, యూత్ సభ్యులు శనివారం వేములవాడలో నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో యూత్ సభ్యులు పరమేశ్వర్‌రావు, మహేందర్‌రెడ్డి, గుండేటి వంశీ, గండి వంశీ, దాసరి నాగరాజు, దాసరి శేఖర్, అందె నరేశ్, చింత ప్రశాంత్, కమ్మరిపేట యువకుడు కోటగిరి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



వేములవాడలో భీమారం ఉపసర్పంచ్ రాజుకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు